# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.02.08.2025.

**ప్రముఖ నాటక రచయిత, నటుడు, సంఘసేవకుడు అయిన శ్రీ బల్లారి రాఘవ గారి జయంతి సందర్భముగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత, ఐ.పి.ఎస్. గారు**

ప్రముఖ నాటక రచయిత, నటుడు, సంఘసేవకుడు అయిన శ్రీ బల్లారి రాఘవ గారి 145వ జయంతి సందర్భముగా ఈ రోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి. సరిత ఐ.పి.ఎస్.గారు శ్రీ బల్లారి రాఘవ గారి చిత్రపటానికి పూలమాలవేసి వారు చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా అడ్మిన్ డి.సి.పి. గారు మాట్లాడుతూ – శ్రీ బల్లారి రాఘవ గారు తెలుగు నాటక రంగానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా అత్యంత గొప్ప సేవలు అందించిన మహానుభావులు. ఆయన రచనలు నేటికీ సమాజాన్ని చైతన్యపరుస్తున్నాయి. నాటక రూపంలో సామాజిక సమస్యలను ప్రదర్శిస్తూ ప్రజలకు స్పష్టమైన సందేశాలను అందించిన గొప్ప నాటకకారుడు" అని కొనియాడారు. బల్లారి రాఘవ గారి జీవిత విశేషాలను గుర్తు చేసుకుంటూ, ఆయన నటనలోని సహజత్వం, రచనలలోని సంస్కార బోధనలు, సామాజిక విలువలపై ఆయన నిబద్ధత గురించి విద్యార్థులకు, యువతకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

★★★